రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

భూ కబ్జాదారుడైన జై హింద్ పై పీడీ యాక్టు

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 14, ప్రభాతవార్త: భూ కబ్జాలకు పాల్పడుతున్న పంజాల జైహింద్ పై పోచారం ఐటీ కారిడార్ పోలీసులు పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు సీఐ జగన్నాథ్ తెలిపారు. ఉప్పల్‌కు చెందిన జై హింద్ (63) తన సహచరుడు రాజా లింగారెడ్డితో కలిసి రాంపల్లి సర్వేనెంబరు 268 పరిధిలో ఉన్న బ్లాక్ ఈ లోని 10.08 గుంటలభూమికి సంబంధించి కుట్రకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. భూమికి సంబంధించిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ పొందిన అనంతరంఆ భూమిని రతన్ లాల్, ముఖేష్ ఆగర్వాల్‌కు విక్రయించినట్లు తెలిపారు. అట్టి భూమి వివాదంలో ఉండటంతో కొనుగోలుదారులు భూమిని స్వీకరించడానికి నిరాకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు జై హింద్ కొనుగోలు దారులతోమాట్లాడి సేల్‌డీడ్ రద్దు చేయించినట్లు తెలిపారు. సేల్‌డీడ్ రద్దు తర్వాత భూమి వివాదంలో ఉండగానే నిందితుడు భూమిలోఅనధికారిక లే అవుట్‌చేసి ప్లాట్లను విక్రయించాడు. ప్లాట్లకు ఎలాంటి వివాదం లేదని కోనుగోలు దారులను నమ్మిస్తూ అమాయక ప్రజలనుమోసం చేసినట్లు ఆరోపణలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయంలో భాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతోపోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితుడు భూ కబ్జాలకు పాల్పడుతుండటంతో పీడీ యాక్టు నమోదు చేసిఅరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.

చేవెళ్లలో గంజాయి రాకెట్



చేవెళ్లలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్న పోలీసులు

విజయవాడ నుంచి మహారాష్ట్ర సరఫరా -22 కేజీల స్వాధీనం-ఇద్దరు నిందితుల అరెస్ట్

చేవెళ్ల, నవంబరు 14, ప్రభాతవార్త: అక్రమంగా తరలి స్తున్న 22 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. చేవెళ్ల సిఐ నరేందర్‌రెడ్డి కథనం ప్రకారం చెవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫరా కాలేజీ సమీపంలో చేవెళ్ల ఎస్ఐ వెంకట్‌ష్ పోలీసులతో వాహన తనిఖీలు చేస్తుండగా ఎపి39 డబ్ల్యుడబ్ల్యు 6222 రిజిస్ట్రేషన్ నంబర్ గల కారునులో అక్రమంగా తరలిస్తున్న సుమారు 22 కేజీల గంజాయి పట్టుకున్నామని తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు నిందితులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా గన్నవరం గ్రామానికి చేందిన నక్క నారాయణ, రాణిమేకల నాగరాజులను పోలీసులు అదుపులోకి తీసుకున్నామరని తెలిపారు. ప్రాథమిక విచారణలో నిందితులు విజయ వాడ నుండి మహారాష్ట్ర రాష్ట్రానికి గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు వెల్లడించారని, ప్రధాన నిందితుడైన నక్క నారాయణపై గతంలో కూడా గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని దొంకరాయి పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదైనట్లు తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకొని, గంజాయి ఎక్కడినుండి తీసుకొని వస్తున్నారు ఎక్కడికి రవాణా చేస్తున్నారని అక్రమ రవాణా వెనుక ఉన్న ఇతర వ్యక్తుల వివరాలపై తదుపరి విచారణ చేస్తున్నామని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం మరియు వినియోగానికి పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు పోలీసులకు సహకరించాలని చెవెళ్ల పోలీసులు సిఐ నరేందర్‌రెడ్డి కోరారు.



పోచారం డివిజన్ మక్త గ్రామంలో జరిగిన సదర్ వేడుకల్లో పాల్గొని మాట్లాడుతున్న పార్షమెంటు సభ్యుడు ఈటల రాజేందర్.

చౌదరిగూడ మక్త గ్రామంలో

ఘనంగా సదర్ వేడుకలు

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 14, ప్రభాతవార్త: యాదవుల ఐక్యతతో సదర్ ఉత్సవాలు జరుపడం అభినందనీయమని మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. పోచారం డివిజన్ చౌదరిగూడ, మక్త కౌసల్యనగర్ కాలనీలో సదర్ ఉత్సవాలు యాదవ సంఘం నాయకుడు బాలు యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ ఈటల రాజేందర్‌తో పాటు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ యాదవ సోదరులు భక్తిశ్రద్ధలతో సదర్ వేడుకలు జరుపుకోవడం మన సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనమని అన్నారు. డీసీసీ అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ మన సంస్కృతికి నిదర్శనంగా ప్రతి యేటా యాదవ సోదరులు ఐక్యతతో ఉండి సదర్ వేడుకలుజరుపుకోవాలని అన్నారు. ప్రతి పండుగ హిందువులకు ప్రకృతితో ముడిపడి ఉందని మన సంప్రదాయాలుమరిచిపోకుండా వేడుకలు ప్రజల సమక్షంలో జరుపుకోవాలని అన్నారు.

చిక్కకుండా...దొరకకుండా

నందిగామ, నవంబరు 14, ప్రభాతవార్త : నందిగామ మండలం రంగాపూర్ లో కలకలం సృష్టించిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ పూర్ణచందర్ గౌడ్ ఎట్టకేలకు 2 నెలల తర్వాత నందిగామ పోలీసులకు చిక్కిన విషయం ఆలస్యంగా వెలుగు చూసిం ది. గత సెప్టెంబర్ ఒక టవ తేదీన అత్తగారింటికి వెళ్తున్నాను అని చెప్పి సాఫ్ట్వే ర్ ఇంజనీర్ పూర్ణ చందర్ గౌడ్ కనిపించకుండా వెళ్లిపోయారు. తమ కుమారుడు కనిపించడం లేద ని తల్లిదండ్రులు నందిగామ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న నందిగామ ఇన్స్పెక్టర్ వీరబాబు నేతృత్వంలో పోలీసులు టీములుగా ఏర్పడి పూర్ణచందర్ గౌడ్ ను పట్టుకున్నట్లు నందిగామ ఏఎస్ఐ శ్రీనివాస్ తెలి పారు. ఉన్న ఒకానొక కుమారుడు మిస్ కావడంతో ప్రతి రోజు తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్కు వచ్చి కుమారుని జాడ కోసం వత్తిడి తెచ్చి ఏడుస్తూ ఉండేవారని చెప్పా రు. వారి బాధ చూడలేక టీంలుగా ఏర్ప డి పట్టుకోవడం కోసం పోలీస్ సిబ్బంది ఎంతో శ్రమించారన్నారు. సొంత ప్లాటును రూ.35 లక్షలకు విక్రయించి పూర్ణచం దర్ గౌడ్ తన గర్ల్ ఫ్రెండ్ తో తిరుగుతూ, మైలర్ దేవరపల్లి లో ఉంటున్నట్లు, ఎమ్మెల్సీ ఓటు కోసం తన స్నేహితు లకు ఫోన్ చేస్తూ లొకేషన్ ద్వారా పట్టుబడినట్లు వివరించారు. మి స్సింగ్ అయినప్పటినుండి పూర్ణ చందర్ గౌడ్ కొత్త ఫోన్లు ,10 సిమ్ కార్డులు మార్చినట్లు, రెండు నెలల కాలంలో పోలీసులకు నిద్రలేమి రాత్రులు లేకుండా , ముప్ప తిప్పలు పెట్టా డని వాపోయారు.

క్రిస్టియన్ జాతరపై మూడోకన్ను

డ్రోన్లు, సీసీ కెమెరాలతో నిఘా.. పోలీసులకు భక్తులు సహకరించాలి ఎస్పీ స్నేహ మెహ్రా

ధారూరు, నవంబరు 14,ప్రభాతవార్త : ధారూరు మండ లంలో జరుగుతున్న మెథడిస్ట్ క్రిస్టియన్ జాతర సందర్భంగా భక్తులు, సందర్శకుల భద్రతే తమకు అత్యంత ముఖ్యమని, జాతరను ప్రశాంతమైన, సురక్షి తమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని విధాలుగా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా స్పష్టం చేశారు. శనివారం జాతర ప్రాంగణాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడారు.

భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో జాతర ప్రాంగణం, ప్రధాన ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు, పార్కింగ్ ప్రదేశాలు, రద్దీ ఎక్కువగా ఉండే చోట్ల సీసీటీవీ కెమెరాలతో పాటు డ్రోన్ల ద్వారా కూడా నిరంతర నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ అవసరమైన చోట అదనపు బలగాలను మోహరిస్తున్నామన్నారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్, జేబు దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక పోలీస్ బృం దాలు అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచు తాయని, భక్తులు కూడా తమ నగదు, మొబైల్ ఫోన్లు, విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మహిళలు, బాలికల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ జాతరలో షీ టీమ్స్ బృందాలను అందుబాటులో ఉంచా మని, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారిపై,



భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పి



ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వారిపై కరి న చర్యలు తీసుకుం టామని ఎస్పీ హెచ్చరించారు. ట్రా ఫిక్ సమస్యలు తలె త్తకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించామని, వాహనదారులు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే వాహనాలను నిలపాలని కోరారు. అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు వంటి అత్యవసర సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, భక్తులు కూడా పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, డీసీఆర్‌బీ డీఎస్పీ జనయ్య, ఇన్‌స్పెక్టర్లు రఘురాం (ధారూర్), బల్వంత్ రాయ్ (సీసీఎస్), అన్వర్ పాషా (ఏహెచ్‌టీయూ), ప్రమీల (భరోసా), ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సందడిగా సత్యన్నారాయణ వ్రతాలు



చీర్యాల లక్ష్మీనృసింహ్మ స్వామి ఆలయంలో సత్యనారాయణ వ్రతాలు చేస్తున్న భక్తులు



చీర్యాల లక్ష్మీనృసింహ్మ స్వామి ఆలయంలో పూర్ణాహుతి చేస్తున్న ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ

కీసర, నవంబరు14, ప్రభాతవార్తఃి

చీర్యాల లక్ష్మీనృసింహ్మ స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా రమా సత్యనారాయణ స్వామి వ్రతా లు శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి దేవాలయం బయట ఉన్న సప్తవృక్షాలు, నాగదేవత దగ్గర కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

ఘనంగా గోదా కళ్యాణంఃి

చీర్యాల లక్ష్మీనృసింహ్మ స్వామి దేవస్థానంలో ఆండాళ్ అమ్మవారు రామారుజ మనవాల మహాముని నమ్మాల్వార్ ధ్వజస్తంభం గోపుర కలశ ప్రతిష్ఠ మహో త్సవం ఘనంగా జరిగాయి. యాదాత్రి రిటైర్డ్ ప్రధాన అర్చకులు నల్లందిగుల్ నరసింహచార్యులు మంత్రో చ్చరణల మధ్య ఆలయ ఫౌండర్ మల్లారపు లక్ష్మీ నారాయణ చేతులమీదుగా అంగరంగ వైభవంగా జరి గాయి. ఏక కాలంలో అర్చి ప్రతిష్టలు జరిగాయి. మహ పూర్ణాహుతి, గోదా కళ్యాణంతో ఈ ప్రతిష్ట మహోత్సవాలు ముగిసాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని, ఆల్వార్‌లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మల్లారపు శ్రీ హరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భక్తుల కార్తీక పూజలు

ఘట్‌కేసర్, నవంబరు 14, ప్రభాతవార్త: శివకేశవులకు అత్యంత ప్రీతిపాత్రమైన పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఎదులాబాద్‌లోని భ్రమ రాంబికా మల్లిఖార్జునస్వామి దేవ స్థానంలో కార్తీక మాసోత్సవాలు ఘనంగా కొన సాగుతున్నాయి. హరిహరుల ఆరాధనకు ఎంతో విశిష్టమైన ఈమాసంలో నిత్యం దీక్షాపరులు, భక్తులు వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వస్తున్నారు. ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్తంభాల వద్ద సాయంత్రం అయ్యప్ప దీక్షాపరులు, సాధారణ భక్తులు కార్తీక దీపాలు వెలిగించి భక్తిభావాన్ని చాటుకున్నారు. మల్లిఖార్జునస్వామివారి సన్నిధిలో ఆకాశ కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక దీపాలంకరణలు చేశారు. హరహర మహాదేవ శంభో శంకర్ అంటూ శివనామస్మరణ చేయడంతో ఆలయ ప్రాంగణమంతా మారుమోగిపోతుంది. ఆలయ అర్చకులు శ్యామ్‌కుమార్ మంత్రోచ్చారణాల మధ్య స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వ హిస్తున్నారు.. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి శివకేశవుల కృపకు పాత్రు లయ్యారు. కార్తీక మాసం పొడవునా ఆలయంలో ప్రత్యేక పూజా కార్య క్రమాలు, దీపోత్సవాలు కొనసాగు తాయని ధర్మకర్త కంట్లం శివకుమార్ తెలిపారు.

న్యాయవ్యవస్థ ప్రజలకు మరింత చేరువ

-కోర్టు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన న్యాయమూర్తులు

వికారాబాద్, ప్రభాతవార్త : జిల్లాలో కోర్టు భవన సముదాయ నిర్మాణంతో జిల్లా ప్రజలకు న్యాయ వ్యవస్థ మరింత చేరువవుతుందని న్యాయ మూర్తులు పేర్కొన్నారు. శనివారం వికారాబాద్‌లో ఫోక్సో, కుటుంబ న్యాయస్థానంతో కూడిన 10+2 కోర్టు భవన సముదాయ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, వికారాబాద్ జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ రేణుక యార, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.లక్ష్మ ణ్, జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి, జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ లతో కలిసి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభం లతో హైకోర్టు న్యాయమూర్తులకు అట్టహాసంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హై కోర్టు న్యాయమూర్తులు అటవీ వసతి గృహంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా లు హై కోర్టు న్యాయమూర్తులకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జ్యోతి ప్రజ్వల గావించి హై కోర్టు న్యాయమూర్తులు మాట్లాడుతూ, జిల్లాలో కోర్టుల ఏర్పాటుతో న్యాయవ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఈ కోర్టుల ప్రారంభం కీలక ముందడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. కోర్టుల్లో రోజురోజు కు కేసులు పెరుగుతున్నాయాని, కేసుల తగ్గుదలకు అందరు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. కోర్టుల్లో భూ సమ



కోర్టు భవన సముదాయం నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తున్న న్యాయమూర్తులు

స్యలు తగ్గించాలంటే మీడియేషన్ చట్టంపై అవగాహన కల్పించి కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కోర్టుల్లో మౌలిక సదుపాయాలు కలిగి ఉండడం ఎంతో అవసరమన్నారు. జిల్లాలో ఫోక్సో న్యాయస్థానం ఏర్పాటుతో బాలలపై జరిగే లైంగిక నేరాలకు సంబంధించిన కేసుల విచారణ మరింత వేగవంతం కావడం జరుగుతుందని అన్నారు. కుటుంబ న్యాయస్థానం ఏర్పాటు వల్లకుటుంబ వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరిం చేందుకు మెరుగైన న్యాయసేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ న్యాయమూర్తి, లాల్‌సింగ్ శ్రీనివాస నాయక్, హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు అనంతసేనా రెడ్డి, ఆకుల మహేష్ కుమార్, జిల్లా అధ్యక్షుడుజి.లవకుమార్, కార్యదర్శి పి.వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మాధవ రెడ్డి, సీనియర్ న్యాయవాది యాదవ రెడ్డి, ఆర్డీఓ వాసుచంద్ర, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిజెఆర్ నగర్‌లో మురికికూపం

ఎవరిదీ నిర్లక్ష్యం ?

భారీ టిప్పర్లతో రోడ్డు ధ్వంసం కేబుల్ పనులతో డైనేజీకి నష్టం

జవహర్‌నగర్,నవంబరు 14,ప్రభాతవార్త : జవహర్‌నగర్ పరిధిలోని బీజేఆర్ నగర్ ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.భారీ టిప్పర్ లారీల రాకపోకలతో రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడగా,పైప్రేటు కాంట్రాక్టర్లు చేప ట్టిన కేబుల్ తవ్వకాలతో డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిన్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఫలితంగా మురుగు నీరు రోడ్డుపైనే ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లు తోంది.దోమలు పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యల బారిన పడే పరిస్థితి నెలకోంది.రోడుపై గుంతల కారణంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవు తున్నా రని,పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు,పాదచారులు తీవ్ర అవస్థలు పడుతున్నారని కాలనీవాసులు చెబుతు న్నారు. భారీ వాహనాల రాకపోకలతో ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు ఇప్పటికైనా స్పందించాలి

మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతు



న్నారు.భారీ టీప్పర్ల రాకపోకలను నియంత్రించడంతో పాటు,కేబుల్ తవ్వకాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.దెబ్బతిన్న డైనేజీ వ్యవస్థను బాగుచేసి,రోడ్డుపై గుంతలను పూడ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్‌ను చేస్తున్నారు.



రామకృష్ణాపురంలో సొంత నిధులతో

బస్టాండ్ నిర్మిస్తున్న పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి

తలకొండపల్లి నవంబరు 14,ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రామకృషా పురం గ్రామంలో ప్రయాణికుల చిరకాల కోరిక తీరనుంది. తలకొండపల్లి మండల పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి తమ సొంత నిధులతో గ్రామంలో బస్టాండ్ నిర్మిస్తున్నారు.గ్రామంలో బస్టాండ్ లేకపోవడంతో ఎండకు,వానకు ప్రయాణీకులు ,విద్యార్థులు,మహిళలు,వృద్ధులు తీవ్రఇబ్బందులు పడుతు న్నారు.బస్సు కోసం గంటల తరబడి రోడ్డుపైనే నిలబడాల్సిన పరిస్థితి ఉండేది.ఈ సమస్యను గ్రామస్తులు చైర్మన్ కేశవరెడ్డి దృష్టికి తీసుకురాగా,ఆయన వెంటనే స్పందించి సొంత నిధులతో బస్టాండ్ నిర్మాణానికి ముందుకొచ్చారు.బస్టాండ్ నిర్మాణంలో భాగంగా శనివారం స్లాబ్ పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ కేశవరెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధే తన ధ్యేయమని,పదవి కేవలం ప్రజా సేవ కోసమేనని తెలిపారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని,గ్రామంలో ఇంకా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.త్వరలోనే బస్టాండ్ నిర్మాణం పూర్తి చేసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి,నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి చేతుల మీదు గా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు.చైర్మన్ తీసుకు న్న ఈ నిర్ణయంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.సొంత నిధులతో గ్రామానికి బస్టాండ్ నిర్మించడం అభినందనీయమ ని,ఇతర నాయకులకు ఆద ర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాను శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు సురెందర్ రెడ్డి,భాగ్యలక్ష్మి మ్మ,లక్ష మ్మయ్య,బి.శేఖర్,సింగల్ విండో డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతిరెడ్డి అచ్చిరెడ్డి,శేఖర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి,నాయకులు మహేష్,బాబు,ముత్యాలు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మోమిన్‌పేట ఎస్ఐ భరత్‌భూషణ్‌పై కేసు

వికారాబాద్, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న జి.భరత్ భూషణ్‌పై హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఓ వ్యాపారిని బెదిరించి డబ్బులు వసూలు చేసేందుకు ప్రయ త్నించిన ముఠాకు ఎస్సై సహకరించినట్లు వచ్చిన ఆరో పణలు పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌కు చెందిన ఓ వ్యాపారిని లక్ష్య ంగా చేసుకొని కొందరు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నిం చినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో ఎస్సై భరత్ భూషణ్ సదరు ముఠాకు సహకరించారని, వ్యాపారికి సంబంధించిన వ్యక్తిగత సమాచారం, లొకేషన్ వివరాలు, కదలికలను నిందితులకు చేరవేశారని బాధితుడు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. బాధితుడి ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో ఎస్సైతో పాటు మరికొందరి పేర్లు కూడా ఉన్నట్లు సమాచారం. పోలీసు అధికారిపై కేసు నమోదు కావడంతో జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

సీతారాంపురం గ్రామంలో 14 మందికి కొత్తగా పింఛన్ సర్టిఫికెట్ల పంపిణీ

షాబాద్, నవంబరు 14,ప్రభాతవార్త : సీతారాంపురం గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోపుగొండ పావని చెన్నయ్య పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన 14 మంది అర్హులైన లబ్ధి దారులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశామ న్నారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, అర్హులైన మరింత మంది లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.గ్రామ ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్య మని ఆమె తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో

గాయపడిన లారీ డ్రైవర్ చికిత్స పొందుతూ మృతి

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 14, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో గాయపడిన లారీ డ్రైవర్ చికిత్స పొందుతూ ఆస్పత్రిలో మృతి చెందిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సంఘటన వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం మెరిపిరాలకుచెందిన ముప్పిడి అశోక్ (39) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం రోజున ఇసుక లారీని నగరానికి తీసుకెళ్లిఆన్‌లోడ్ చేసి తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో భోజనం కొరకు జోడిమెట్ల వద్ద లారీ నిలిపాడు. భోజనం చేసిన తర్వాత హోటల్ నుండి లారీ వద్దకు వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో అశోక్‌కు తీవ్రంగా గాయాలైనాయి. దీంతో స్థానికులు బాధితుడ్ని గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ సీఐ జగన్నాథ్ తెలిపారు.



నాగారంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

సిఎం సహాయనిధి నిరుపేదలకు వరం

కీసర, నవంబరు14, ప్రభాతవార్త: సిఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని గోధుమ కుంట గ్రామానికి చెందిన వంగేటి వెంకట్‌రెడ్డి వైద్యచికిత్స నిమిత్తం రూ.51 వేలు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజంగా అర్హులైన పేదలకు చేరాలన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు, ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు సిఎం సహాయనిధి ఎంతో ఊంటనిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ సమస్యలను ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకటి మహేందర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు ప్రేమ్‌నాథ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి మంచాల పెంటయ్య, మాజీ ఉపసర్పంచ్ మంచాల రాజలింగం, నాయకులు మహేందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి దీక్ష ఆధ్యాత్మికకు, ఐక్యతకు నిదర్శనం

కీసర, నవంబరు14, ప్రభాతవార్త:
అయ్యప్ప స్వామి దీక్ష ఆధ్యాత్మిక క్రమశిక్షణకు, ఐక్యతకు నిదర్శనమని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం నాగారం డివిజన్ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో అయ్యప్ప స్వామి కన్నెపూజకు హజరయ్యారు. వందల మంది అయ్యప్ప స్వామి కన్నె స్వామి పూజ అత్యంత భక్తి శ్రద్దలతో, వైభవంగా నిర్వహించబడింది. అనంతరం భక్తులకు స్వామివారి తీర్ద ప్రసాదాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి నామస్మరణతో ఆ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక శోభతో నింపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు, స్దానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

నందిగామ, నవంబరు 14, ప్రభాతవార్త :యోగ సర్వరోగ నివారణ తోపాటు,ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తుందని నందిగామ మండల ఉత్తమ రైతు అవార్డు గ్రహీత జిల్లెల్ల బాల్ రెడ్డి అన్నారు. మనిషి ధైనందిన జీవితంలో, కాలంతో పోటీ పడుతున్న తరుణంలో యోగ అవసరం అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉంటేనే దేన్నైనా సాధించగలమన్నారు. నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నడుస్తున్న యోగా శిక్షణ శిబిరంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిక్షణ శిబిరంలో యోగ మాస్టర్ లు సోమ శ్రీనివాస్ గుప్తా, రవికుమార్, ఏకుల రవి తదితరులు ఉన్నారు.

హెచ్ బిఎల్ సేవలు అభినందనీయం..!

నందిగామ, నవంబరు 14, ప్రభాతవార్త : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని హెచ్ బి ఎల్ యజమానులు స్థానిక విద్యార్థుల చదువులను ప్రోత్సహిస్తూ వారికి బ్యాగులు అందజేయడం అభినందనీయమని సర్పంచ్ కొమ్ము కృష్ణ అన్నారు. శనివారం నందిగామ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు హెచ్ బిఎల్ హెచ్ ఆర్ మేనేజర్ చలపతిరావు, రాజశేఖర్ రెడ్డిలు సర్పంచ్ తో కలిసి బ్యాగుల వితరణ చేశారు. భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సర్పంచ్ కొమ్ము కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహనీయుల అడుగుజాడల్లో నడిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. క్రమశిక్షణతో, పట్టుదలతో,కష్టపడి చదివితే విజయాలు సొంతమవుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ సుధాకర్, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు అగ్గి మమత సూరి, బొమ్మ గళ్ళ నర్సింలు, నాయకులు బుర్రి నరేందర్ రెడ్డి, ఎర్రగారి రమేష్, చాకలి బాలరాజ్, తడకల జంగయ్య, ఉపాధ్యాయులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ హైస్కూల్లో మాక్ పార్లమెంట్

నందిగామ, నవంబరు 14, ప్రభాతవార్త :నందిగామ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు మాక్ పార్లమెంట్. నిర్వహించారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులు దేశ అత్యున్నత శాసనసభ లో సమావేశమై దేశానికి అవసరమైన చట్టాలు చేస్తారు. ప్రభుత్వ పనితీరును సమీక్షి స్తారు. అన్ని శాఖలపై చర్చలు జరుపుతారు. అచ్చం తీసిపోని రీతిలో నందిగామ హైస్కూల్ విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా అనుకరించి తమ ప్రతిభను చాటారు. మాక్ పార్లమెంటులో విద్యార్థులు ప్రదర్శించిన తీరును సర్పంచ్ కొమ్ము కృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్మాస్టర్ సుధాకర్, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, హై స్కూల్ పిఈటి (పీడీ) శ్రీనివాస్, నాయకులు ఎర్రగారి రమేష్, శ్రీ బాలరాజ్, తడకల జంగయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

సర్పంచ్ గడ్డం వెంకటయ్య

కుల్కచర్ల,నవంబరు 13,ప్రభాతవార్త: యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని సర్పంచ్ గడ్డం వెంకటయ్య అన్నారు. శనివా రం మండల పరిధిలోని పిరంపల్లి గ్రామ పంచాయితీ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల స్నేహపూర్వక ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.అయన సేవలు కొనియాడారు. విద్యార్థులు డ్రా పౌట్ కాకుండా తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. యువత డ్రగ్స్ కి బానిసలు కాకుండా మంచి మార్గంలో నడవాలని బాలి కల అక్రమ రవాణా మరియు విద్యార్థుల పలు అంశాలపై చర్చించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాఘ వేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ శాంత మొగు లయ్య, వార్డు సభ్యులు శ్రీలత శ్రీశైలం, మోహన్, కిష్టమ్మ, మరియు గ్రామపెద్దలు జి,రమేష్, నక్క నర్సింలు ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య అంగన్వాడీ టీచర్ వెంకటమ్మ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలంటే నెహ్రూకే కాదు.. నాకూ ఎంతో ఇష్టం

షాద్‌నగర్, నవంబరు 14, ప్రభాతవార్త : పిల్లలంటే ప్రేమ, వారి చిరునవ్వంటే ఆనందం.. ఇదే చాచా నెహ్రూ జయంతి సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ చూపించిన మానవతా దృక్పథం. ఓ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఆయన, ఆ కుటుంబంలోని చిన్నారిని ఆప్యాయంగా పలకరించి బహుమతి కొనుక్కోవడానికి నగదు అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.షాద్‌నగర్ పట్టణంలోని 27వ వార్డులో శనివారం ఈ సంఘటన చోటుచేసుకుంది. రేషన్ కార్డు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆమె సమస్యను ఇటీవల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి 24 గంటల్లోనే రేషన్ కార్డు మంజూరయ్యేలా చొరవ తీసుకున్నారు. శనివారం ఆమెకు రేషన్ కార్డుతో పాటు బియ్యాన్ని కూడా అందజేశారు. ఈ సందర్భంగా నాగమణి కుమార్తె చిన్నారి కల్పనను చూసిన ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించి ఏం చదువుతున్నావని అడిగి తెలుసుకున్నారు. అదే రోజు చాచా నెహ్రూ జయంతి కావడంతో పిల్లలపై తనకున్న ప్రేమను చాటుకుంటూ.. "ఈరోజు చాచా నెహ్రూ జయంతి. ఆయనకు పిల్లలంటే ఎంతో ఇష్టం. నాకు కూడా పిల్లలంటే చాలా ఇష్టం. నీకు నచ్చిన బహుమతి కొనుక్కో.. బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి" అంటూ తన జేబులో నుంచి నగదు తీసి చిన్నారికి అందజేశారు.

గిట్టుబాటు ధరతోపాటు మార్కెటింగ్ సౌకర్యం

ఆమనగల్లు, నవంబరు14, ప్రభాతవార్త: రైతు సంక్షేమానికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ, రైతులకు అండగా నిలిచేందుకు పలు కార్యక్రమాలు చేపడుతోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌ను కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. ఆమనగల్లు మార్కెట్ యార్డులో స్థానిక పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, మున్సిపాలిటీ చైర్మన్ పత్యానాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ.. రైతన్నలకు గిట్టుబాటు ధరలను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ఆరుగాలం పండించిన పంటను అన్నదాతలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని గిట్టుబాటు ధరలను పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేపట్టాలని సంబంధిత నిర్వాహకులకు సూచించారు.

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల ప్రకారం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,461, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2,441 చెల్లించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఎన్నికల ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏడు రకాల సన్నధాన్యాలకు ప్రభుత్వం బోనస్ అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సభ్యులు నిట్టనారాయణ, కాలె మల్లయ్య, టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లులో ధాన్యంను తూకం వేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

రైతన్నల విశ్వాసానికనుగుణంగా సహకార సేవలు

అన్నదాతలకు అండగా నిలుస్తూ, రైతన్నల విశ్వాసానికనుగుణంగా సహకార సంఘాలు మెరుగైన సేవలందించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్‌గా గూడూరు శ్రీనివాస్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.
చైర్మన్ గూడూరు తోపాటు పాలకవర్గాన్ని శాలువాలతో సత్కరించి అభినం దించారు. అనంతరం కార్యాలయం ఆవరణలో సహకార సంఘం పతాకంను చైర్మన్ గూడూరు శ్రీనివాస్‌రెడ్డి ఎగుం 'వేశారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాటగీతనర్సింహ్మా, మున్సిపాలిటీ చైర్మన్ పత్యనాయక్, టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివా ్ గౌడ్, పాలకవర్గం సభ్య లు నిట్టనారాయణ, కాలె మల్ల య్య, ఆనంద్‌నాయక్, గౌనియాదమ్మ, ఒగ్గు వెంకటమ్మ, తల్లోజు పెంటమ్మ, కర్నా టి భగవవాన్‌రెడ్డి కార్యాలయ సీఈఓ పద్మాకర్‌రెడ్డి, గోరటి దేవేందర్, చుక్క అల్లాజీగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, సీనియర్ నాయకులు గుర్రం కేశవులు, ఎంగలి ప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టరన వస్పుల శ్రీశైలం, శ్రీకాంత్, ఫరీద్ తదితరులు ఉన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

-పల్లవి కిడ్స్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవం
-పల్లవి కిడ్స్ స్కూల్ డైరెక్టర్ అంజనేయులు

చేవెళ్ల, నవంబరు 14, ప్రభాతవార్త:
నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణ, పట్టుదల, సృజనాత్మకతను అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పల్లవి కిడ్స్ స్కూల్ డైరెక్టర్ అంజనేయులు సూచించారు.చేవెళ్ల లోని పల్లవి కిడ్స్ స్కూల్ ఆవరణలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పల్లవి కిడ్స్ స్కూల్ డైరెక్టర్ అంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ విద్యార్థులు తీర్చిదిద్దాల్సిన భాద్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.
అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల నృత్యాలు, ప్రతిభా ప్రదర్శనలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు
ఫోటో..రైటప్.



చేవెళ్ల లోని పల్లవి కిడ్స్ స్కూల్ బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించిన దృశ్యం

విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

చేవెళ్ల, నవంబర్ 14, ప్రభాతవార్త: విద్యార్థులు ఉన్నత చదువులను చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి సూచించారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని బాలికల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం రవీంద్ర భారతిలో నిర్వహించిన కల్చరల్ ప్రోగ్రాంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, షీల్డులు అంద ేజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజ ఆగి రెడ్డి, మద్దెల శ్రీనివాస్, కృష్ణ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



కల్చరల్ ప్రోగ్రాంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి

పేదలకు అండగా ప్రజాపాలన

ఆమనగల్లు, నవంబరు14, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదలకు అండగా నిలుస్తూ రాష్ట్రంలో ప్రజాపాలన సాగిస్తున్నామని, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందిస్తున్నామని ఆయన అన్నారు. శనివారం ఆమనగల్లు పట్టణంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్‌లో నిర్వహించిన ఆసరా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు కొత్త పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ ఆసరా పింఛన్లు పేద కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో తోడ్పాటునందిస్తూ వారి జీవనానికి భరోసా కల్పిస్తున్నాయని పేర్కొన్నారు.



లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి ఆసరా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని, అభివృద్ధితోపాటు సంక్షేమానికి సమ ప్రాధాన్యతనిస్తూ తెలంగాణ ప్రభుత్వం సమర్థవంతమైన పాలన సాగిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష ్యమని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆసర పింఛన్ల కొరకు అర్హులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో వారి కోరిక నేటితో తీరిందన్నారు. సంక్షేమ పథకాలు అమలులో దుర్వినియోగం కాకుండా అర్హులైన ప్రతిఒక్కరికి పథకాలు అందేలా సంస్కరణలు తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. దేశంలో తెలంగాణ పథకాలను ఇతర రాష్ట్రాలు అనుసరిస్తుండడం అభినందనీయమన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన మాట కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నేనావత్ పత్య నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, నాయకులు నిట్ట నారాయణ, కాలే మల్లయ్య, మార్కెట్ కమిటీ సభ్యులు వసుప్పుల శ్రీశైలం, వసుప్పుల శ్రీకాంత్, ఎంగలి ప్రసాద్, ఫరీద్, మెకానిక్ బాబా తదితరులు, ప్రజలు పాల్గొన్నారు.



చేవెళ్ల కేంద్రంలో నిర్వహించిన ఎంఆర్‌పిఎస్,ఎంఎస్‌ఎఫ్ ముఖ్యనాయకుల సమావేశంను మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ

సామాజిక పరివర్తన విద్యార్థులతోనే సాధ్యం

చేవెళ్ల, నవంబరు 14, ప్రభాతవార్త :సామాజిక పరివర్తన విద్యార్థులతోనే సాధ్యమని,మహనీయుల ఆశయ సాధన మాదిగ విద్యార్థులు ఏకం కావాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ సూచించారు.చేవెళ్ల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్,ఎంఎస్‌ఎఫ్ ముఖ్యనాయకుల సమావేశంను ఎంఆర్‌పిఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు కొండాపురం మల్లేష్ మాదిగ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ దేశంలో శతాబ్దాల తరబడి కొనసాగుతున్న కులపరమైన అవమానాలు, అంటరానితనం, అణచివేత, అసమానతలు, వివక్షత మొదలగు రుగ్మతలు తొలగిపోయి నూతన సమాజం నిర్మాణం జరిగే విధంగా సామాజిక పరివర్తన జరగడం విద్యార్థులతోనే సాధ్యమవుతుందని ఎంఆర్‌పిఎస్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. మాదిగ కులంలో అక్షరాస్యత రేటు పెరిగే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులను చైతన్యం చేయాలని అన్నారు. అత్యధిక జనాభా కలిగిన కులంగా మాదిగలు ఉన్న అభివృద్ధిలో వెనుకబడి ఉన్నారని, నిరక్షరాస్యతలో, పేదరికంలో, భూమిలేని నిరుపేదల జాబితాలో వెనకబాటులో మొదటి వరుసలో ఉన్నారని గుర్తుచేశారు. అందుకోసం మాదిగలు అలాగే పేదవర్గాల అభ్యున్నతి కోసం పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఎంఆర్‌పిఎస్ సాధించిన ఎస్సీ వర్గీకరణ చట్టం ద్వారా అందుతున్న 9 శాతం రిజర్వేషన్లను అందిపుచ్చుకొని విద్యా ఉద్యోగాల్లో విద్యార్థులు రాణించాలని కోరారు. బుద్ధుడు నుండి మొదలుకొని పూలే అంబేద్కర్ జగ్జీవన్ రామ్, కాన్షిరాం నేటి మందకృష్ణ మాదిగ వరకు మహనీయులు సాగించిన పోరాట బాటలో ప్రతిఒక్కరు నడవాలని అందుకోసం ఎంఎస్‌ఎఫ్,ఎంఎస్‌యు విద్యార్థి సంఘాల్లో విద్యార్థులు చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కాడిగాళ్ల ప్రవీణ్ మాదిగ,ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగ, వెంకటేష్ మాదిగ, లింగం సాయి మాదిగ, దాసరి నాగేష్ మాదిగ, రాజేందర్ మాదిగ, చంటి మాదిగ, శేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు .

పేద మహిళ ఆవేదనకు 24 గంటల్లో పరిష్కారం

షాద్‌నగర్, నవంబరు14, ప్రభాతవార్త: షాద్‌నగర్ పట్టణానికి చెందిన ఒంటరి మహిళ బుర్ర నాగమణి సమస్యపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తక్షణమే స్పందించి ఒక్కరోజులోనే పరిష్కారం చూపించారు. ప్రజలకు కష్టకాలంలో అండగా నిలిచి సేవ చేసినవాడే నిజమైన నాయకుడని ఆయన పేర్కొన్నారు. ఖురాన్, భగవద్గీత, బైబిల్ వంటి పవిత్ర గ్రంథాలన్నీ సాటి మనిషికి సేవ చేయాలనే సందేశాన్ని ఇస్తాయని, పవిత్ర కార్తీక మాసంలో నిరుపేదలకు సహాయం చేయడం ఎంతో ఆత్మతృప్తినిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ఒంటరి మహిళలు, వితంతువులు, గీత కార్మికులు, దివ్యాంగులు, పద్మశాలీలకు ఆసరా పింఛన్లు మంజూరు చేసిందని తెలిపారు. షాద్ నగర్ పట్టణానికి చెందిన 15వ వార్డులోని బుర్ర నాగమణి తన భర్త విడిచిపెట్టి పదేళ్లు గడిచినా ఇన్నాళ్లూ పింఛన్ అందలేదని, ఇటీవల పింఛన్ మంజూరైనా రేషన్ కార్డు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే స్పందించిన వీర్లపల్లి శంకర్ జిల్లా కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారితో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. ఆయన చొరవతో 24 గంటల్లోనే నాగమణికి రేషన్ కార్డు మంజూరైంది. అనంతరం 28వ వార్డులోని రేషన్ దుకాణం ద్వారా బియ్యం కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్ పార్టీలకు అతీతంగా పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పత్రికా ప్రతినిధులు కూడా కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, బాలరాజు గౌడ్, కౌన్సిలర్లు మురళి మోహన్ అప్పి, సాదత్, పెంటయ్య, దిలీప్, ముబారక్ అలీ ఖాన్, జుమ్మత్ ఖాన్, మంగ మధు, వెంకట్రాం రెడ్డి, శుక్ర వర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, మహమ్మద్ ఇబ్రహీం, డాక్టర్ బుచ్చయ్య, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక పూజలు..అన్నప్రసాద వితరణ

ఘట్‌కేసర్, నవంబరు 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి దేవస్థానంలో శనివారం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్తీకమాస పూజల్లో భాగంగా భక్తులు ఉదయాన్నే ఆలయానికి విచ్చేసి స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఎదులాబాద్‌కు చెందిన భానుక కవిత–అంజనేయులు దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద పంపిణీ నిర్వహించారు. ఈసందర్భంగా అన్నదాతను ఆలయ ధర్మకర్త కంట్లం శివకుమార్ శాలువాతో సన్మానించారు. కార్తీకమాసంలో ప్రతి సోమవారం ఆలయంలలో భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు కంట్లం గౌరీశంకర్, సొసైటీ మాజీ డైరెక్టర్ గాయరు విశ్వనాథం, ప్రదీప్, నరేశ్, ఓంప్రకాష్, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

ఘట్‌కేసర్, నవంబరు 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ అవుషాపూర్‌లో శనివారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ మీడియం పాఠశాలలో దేశ మొదటి ప్రధానమంత్రి స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ జయంతి సందర్భంగా టీచర్లు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసఇ నివాళులు అర్పించారు. ఈకార్యక్రమానికి పాఠశాల చైర్మన్ కంచర్ల వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. నేటి బాలలు రేపటి పౌరులని విద్యార్థులు శ్రద్దగా చదువుకొని ఉత్తములుగా ఎదగాలని ఆయన సూచించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రసంగాలు, నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఉత్సాహంగా ప్రదర్శించారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చైర్మన్ వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రిజ్వానాబేగం, ఉపాధ్యాయురాలు అఫ్సానాబేగం తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణ, పశు సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

నందిగామ, నవంబరు 14, ప్రభాతవార్త :ఏలీనినో ప్రభావంతో వర్షాలు కురవక భూగర్భ జలాలు అడుగంటి బోరుబావులో నీరు కరువై తాగు, సాగునీటికీ ఇబ్బందులు తలెత్తుతున్నాయని, నీటి సంరక్షణకు, పశు సంరక్షణకు, గడ్డి నిల్వకు ప్రతి రైతు ప్రాధాన్యం ఇవ్వాలని షాద్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి రైతులకు సూచించారు. శనివారం నందిగామ మండలం పిట్టలగూడ గ్రామంలో షాద్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఆవుల సంరక్షణ, వాటి ఆరోగ్యం, పశుగ్రాసం కోసం తీసుకునే చర్యలపై పశు వైద్య నిపుణులు రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాకలి నరసింహులు, ధరూర్ సతీష్ పటేల్, వార్డు సభ్యులు గంగిశెట్టి సరిత మురళి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమార స్వామి గౌడ్, నందిగామ సింగిల్ విండో మాజీ చైర్మన్ కుందారం వెంకట్ రెడ్డి, మండల ఉత్తమ రైతు అవార్డు గ్రహీత జిల్లెల్ల బాల్ రెడ్డి, నందిగామ సింగిల్ విండో డైరెక్టర్ చేన్నగళ్ళ జంగయ్య , గంగిశెట్టి శ్రీశైలం తదితరులు ఉన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

షాబాద్, నవంబరు 14, ప్రభతవార్త :విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని అంతారం గ్రామ సర్పంచ్ ఈగ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం షాబాద్ మండలం అంతారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేందర్, ఉపసర్పంచ్ దర్శనాల రజనీ మహేందర్, వార్డు సభ్యులు చంద్రశేఖర్, అశోక్, మహమ్మద్ ముజీబ్, అనిత, ఉపాధ్యాయులు హేమలత, సుజాత, గ్రామ పెద్దలు రాములు, యాదగిరి, మంగమ్మ, రాణి, బాలమణి, పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

షాబాద్ మండలం మన్మర్రి, నవంబర్ 14:. మన భారతదేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల మన్మర్రిలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు కొందరు ఉపాధ్యాయుల పాత్ర పోషించి తరగతులను నిర్వహించడం జరిగింది, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపన్యాసాలు, విద్యార్థులకు బహుమతుల పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మర్పల్లి అశోక్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ... చాచా నెహ్రూకి పిల్లలంటే ఎంతో ఇష్టమని, అందుకే మనం ఆయన్ను ప్రేమగా చాచానెహ్రూ అని పిలుచుకుంటామని, నేటి బాలలే రేపటి పౌరులని ఆయన నమ్మేవారని, పిల్లలకు మంచి చదువు, విలువలు అందిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని, నెహ్రూ విశ్వసించారని తెలపడం జరిగింది. .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్పల్లి అశోక్, గ్రామపంచాయతీ కార్యదర్శి శివ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ రామచంద్రయ్య, కారోబార్ పరమేష్, ఉపాధ్యాయులు వెంకటమ్మ, సత్యం, శ్రీలత, వెంకటేశ్వరి, అనురాధ, చంద్రకళ, మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి

జవహర్‌నగర్, నవంబరు14. ప్రభాతవార్త: జవహర్‌నగర్ డివిజన్‌లో బీజేపీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా డివిజన్ నూతన కార్యవర్గాన్ని నియమించారు. డివిజన్ అధ్యక్షుడు కళికోట కమలాకర్ ఆధ్వర్యంలో జవహర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశానికి మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా బుద్ది శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేద ప్రజలకు చేరవేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా బొమ్మ యాదగిరి, మధ్య బోయిన రాజు, ముచ్చర్ల యదగిరి, ప్రధాన కార్యదర్శులుగా ఆదిమూలం రాఘవ, పుల్లూరి అనిల్ కుమార్, కోశాధికారిగా కోమాకుల రాజును నియమించారు. వివిధ విభాగాల బాధ్యతల్లో యువ మోర్చా అధ్యక్షుడిగా శాగ అనిల్, మహిళామోర్చా అధ్యక్షురాలిగా ఇంద్రపాల భవాని, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా తేలు శ్రీనివాస్ ,దళిత మోర్చా అధ్యక్షుడిగా రామంచ క్రాంతి, గిరిజన మోర్చా అధ్యక్షుడిగా లావుడ్యా రాంలాల్ నాయక్, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా సాదరమైన రవి ముదిరాజ్, ఎండోమెంట్ సెల్ కన్వీనర్‌గా దుస్స లక్ష్మీనారాయణలను నియమించారు.

పాదయాత్రలో జరిగిన రోడ్డు ప్రమాదంపై విచారణ జరపాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి నర్సింగ్‌రావు

శామీర్‌పేట, నవంబరు 14, ప్రభాతవార్త: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేస్తున్న పాదయాత్రలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని మేడ్చల్ జిల్లా మున్నూరుకాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి నర్సింగ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్న పాదయాత్రను భగ్నం చేసేందుకు రాజకీయ శక్తులు కుట్రలు పన్నినట్లు స్పష్టం అవుతుందని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుమలగిరి-మోత్కూరు మధ్య అన్నాజీపురం సమీపంలో తీన్మార్ మల్లన్న శుక్రవారం పాదయాత్ర కొనసాగుతున్న సమయంలో ఓ వాహనం అతివేగంగా వస్తూ రోడ్డు ప్రమాదం చేయటం, దీనిలో పాదయాత్రలో ఉన్న వారికి కొందరికి తీవ్రగాయాలు కావటంతో పాటు కాన్వాయ్ కార్లు కూడ దెబ్బతిన్నట్లు తెలిపారు. ఈ రోడ్డు ప్రమాద సంఘటన అనుమానస్పదంగా ఉందని వెంటనే ప్రభుత్వం ఈ విషయంపై సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల రాజ్యాధికారం కోసం తీన్మార్ మల్లన్న చేపట్టిన పాదయాత్రను భగ్నం చేసేందుకు కొన్ని రాజకీయ శక్తులు కుట్రలు పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. బిసిలను చైతన్యం చేస్తూ పాదయాత్రను చేస్తుండగా పాదయాత్రను అడ్డుకునేందుకు కొన్ని అసాంఘిక శక్తులు కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తీన్మార్ మల్లన్న పాదయాత్ర చేస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదం జరిగి బయట పడ్డారని, పాదయాత్రలో పాల్గొన్న ఇద్దరికి తీవ్రగాయాలు కావటం, కార్లను కూడ ఢీకొనటంతో దెబ్బతిన్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే తీన్మార్ మల్లన్న పాదయాత్రలో జరిగిన రోడ్డు ప్రమాద సంఘటనపై నిష్పక్షపాతంగా తక్షణమే విచారణ జరపాలని అన్నారు. దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో తమ హక్కులను కాపాడుకునే స్వేచ్ఛ ప్రతి ఒక్కరికి ఉంటుందని ఆయన అన్నారు. తీన్మార్ మల్లన్న పాదయాత్రలో ఉన్నందున ప్రమాదం తప్పిందని కార్లు దెబ్బతిన్నట్లు, కొందరికి తీవ్రగాయాలు అయినట్లు వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని కోరారు. తీన్మార్ మల్లన్నకు భద్రతను పెంచాలని ప్రభుత్వాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి నర్సింగ్‌రావు కోరారు.

ఘనంగా జాతీయస్థాయి ఫార్మసీ సదస్సు ఫార్మెక్స్

ఘట్‌కేసర్, నవంబరు 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ డివిజన్ కొండాపూర్‌లోని సంస్కృతి కళాశాలలో జాతీయస్థాయి ఔషధ సదస్సు ఘనంగా నిర్వహించారు. సంస్కృతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి ఫార్మసీ సదస్సులో దేశవ్యాప్తంగా వివిధ ఫార్మసీ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 'ఎఐ డ్రివెన్ ఇన్నోవేషన్ ఇన్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎసెలరేటింగ్ డిస్కవరీ టు పేషెంట్ కేర్' అనే ప్రధాన ఇతివృత్తంతో నిర్వహించిన ఈసదస్సులో ఔషధ పరిశోధన, అభివృద్ధి, తయారీ, ఫార్మసీ ప్రాక్టీస్, రోగుల ఆరోగ్య సంరక్షణలో కృత్రిమ మేధస్సు వినియోగం, నూతన ఆవిష్కరణలు, భవిష్యత్తు అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. సదస్సులో ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు మోంటు ఎం.పటేల్ జాతీయ స్థాయి ఫార్మెక్స్-2026 బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెఎన్‌టియు ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.సునీతారెడ్డి, పాలమూరు విశ్వవిద్యాలయం ఫార్మసీ హెడ్ వీరారెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పుల్లారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డి.వరుణ్ తదితరులు పాల్గొన్నారు. శనివారం నిర్వహించిన సాంకేతిక సమావేశాల్లో ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశ్రమ నిపుణులు, విద్యావేత్తలు పాల్గొని తమ విలువైన అనుభవాలను, పరిశోధనా పరిజ్ఞానాన్ని విద్యార్థులు, అధ్యాపకులతో పంచుకున్నారు. ఈసందర్భంగా ముఖ్య వక్తలుగా డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ అసోసియేట్ డైరెక్టర్ పి.విజయలక్ష్మి ్మ, ఐఐసిటి-సిఎస్ఐఆర్ విశ్రాంత ముఖ్య శాస్త్రవేత్త భానుప్రకాష్ కోటమర్తి, పాలమూరు విశ్వవిద్యాలయం యుసిపిఎస్ హెడ్ వీరారెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పిసిఐ సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు పాల్గొని వివిధ అంశాలపై ప్రసంగించారు. ఈసదస్సులో వివిధ ఫార్మసీ కళాశాలలకు చెందిన విద్యార్థులు తమ పరిశోధనా పత్రాలను మౌఖిక, పోస్టర్ ప్రజెంటేషన్ల రూపంలో ప్రదర్శించారు. నిపుణులతో ముఖాముఖి చర్చలు, ప్రశ్నోత్తరాల కార్యక్రమాలు విద్యార్థుల్లో పరిశోధనా ఆసక్తిని, శాస్త్రీయ దృక్పథాన్ని, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించాయి. ఈకార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ.వి.రమణారెడ్డి, కార్యదర్శి ఎం.రాజేంద్రకృష్ణ, సెక్రటరీ ఎ.చరితారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ హవీష్‌రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ కె.శివ కేశవరెడ్డి, ప్రిన్సిపాల్ పి.జానకిరాములు, ఫార్మసీ ప్రిన్సిపాల్ ఆర్.నరసింహారావు, వైస్‌ప్రిన్సిపాల్ డి.స్వాతితో పాటు విభాగాధిపతులు వి.ఉమారాణి, పి.మునిజ, పి.లక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు. ఈజాతీయ సదస్సు ద్వారా విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు, ఫార్మసీ పరిశ్రమ నిపుణుల మధ్య విజ్ఞాన మార్పిడిని ప్రోత్సహించడం, పరిశోధనా సంబంధాలను బలోపేతం చేయడం,

నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యమని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఫార్మసీ రంగంలో కృత్రిమ మేధస్సు వినియోగం ద్వారా నూతన ఔషధ ఆవిష్కరణలకు, మెరుగైన రోగి సేవలకు మార్గం సుగమం చేయడంలో సదస్సు చక్కని వేదికగా నిలిచిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

రాహుల్ పర్యటనతో బిజెపి నేతల అరెస్ట్ - ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి

ఘట్‌కేసర్, నవంబరు 14, ప్రభాతవార్త: హైదరాబాద్‌లో ఎఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ పర్యటన నేపథ్యంలో భారత్ సమ్మిట్‌కు వ్యతిరేకంగా బిజెపి నాయకులు నిరసన కార్యక్రమంలో పాల్గొనకుండా ఘట్‌కేసర్ పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిని శనివారం ఆయన నివాసంలో అదుపులోకి తీసుకుని ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బిజెపి మండల కార్యదర్శి రమేష్‌నాయుడు, బీజేవైఎం ఘట్‌కేసర్ డివిజన్ అధ్యక్షుడు సురువు అనిల్‌గౌడ్‌లను అదుపులోకి తీసుకొని పీఎస్‌కు తరలించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ముగ్గురు నేతలను పోలీస్‌స్టేషన్‌లో ఉంచి సాయంత్రం వారి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈసందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా రాహుల్ గాంధీ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి నిరసన తెలిపే హక్కు ఉందని, ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను ముందస్తు అరెస్టుల పేరుతో అణిచివేయాలని చూడటం సరికాదని అన్నారు. ప్రజల తరఫున తమ గళాన్ని వినిపించడాన్ని ఎలాంటి నిర్బంధాలు ఆపలేవని స్పష్టం చేశారు. తెలంగాణలో నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాహుల్ గాంధీ దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.

తెలంగాణలో ప్రజలకు ఇచ్చిన హామీలు, వాటి అమలు, క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలపై సమాధానం చెప్పాలన్నారు. రాహుల్‌గాంధీ హైదరాబాద్‌కు వస్తున్నారనే కారణంతోనే ముందస్తు అరెస్టులు చేయడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. రాజకీయంగా ఎవరు ఎక్కడ పర్యటించినా ప్రజల సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయని, నాయకుల పర్యటనలతో కాకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం ద్వారా పాలనలో తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, నిరసనలను అడ్డుకోవడం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం కావని అన్నారు. పోలీసుల ముందస్తు చర్యలకు భయపడేది లేదని, ప్రజా సమస్యలపై తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు.

ఫోర్జరీలేఖ కుట్రదారులను అరెస్ట్ చేయాలి - ముగ్గురిపై కేసు నమోదు

ఘట్‌కేసర్, నవంబరు 14, ప్రభాతవార్త: తహశీల్దారు పేరుతో ఫోర్జరీ చేసి నకిలీలేఖను సృష్టించిన కేసులో నిందితులను అరెస్ట్ చేయాలని పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ అవుషాపూర్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఘట్‌కేసర్ మండల తహశీల్దార్ చంద్రశేఖర్ పేరుతో నకిలీ అధికారిక లేఖను సృష్టించి, ఫోర్జరీ సంతకంతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించిన ఘటనపై ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో గత ఆగష్టులో క్రిమినల్ కేసు నమోదైందని తెలిపారు. విచారణ జరిపిన పోలీసులు ఈవ్యవహారంలో కుట్ర చేసి భూమి రిజిస్ట్రేషన్ కాకుండా ప్రయత్నించి బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, బాలగౌని సుమన్‌గౌడ్, గాదె యాదగిరిలపై కేసు నమోదు చేశారని తెలిపారు. ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ అన్నోజిగూడ సర్వే నెం. 93/అఎ లో 2 ఎకరాల 18 గుంటల పట్టా భూమికి సంబంధించి బోయపల్లి మల్లారెడ్డి తన కుమారులకు భూమి మ్యుటేషన్ చేసేందుకు దరఖాస్తు నెం.2600170044 ద్వారా పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని, చెల్లించిన చలానా మొత్తాన్ని రీఫండ్ చేయాలని కోరుతూ తహశీల్దార్ నుంచి ఘట్‌కేసర్ సబ్ రిజిస్ట్రార్‌కు ఒక అధికారిక లేఖ వెలువడినట్లు సామాజిక మాధ్యమాలో ప్రచారం జరిగిందని పేర్కొన్నారు. లేఖను పరిశీలించగా అది ఘట్‌కేసర్ తహశీల్దార్ కార్యాలయం నుంచి జారీ కాలేదని, తహశీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ లేఖను సృష్టించినట్లు తేలిందని తెలిపారు. ప్రభుత్వ అధికారి సంతకాన్ని ఫోర్జరీ చేసి, అధికారిక ముద్రను దుర్వినియోగం చేస్తూ, రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఆటంకం కలిగించే ఉద్దేశంతో కొందరు వ్యక్తులు ఈ నకిలీ పత్రాన్ని తయారు చేసి వాట్సాప్ తదితర మాధ్యమాల్లో సర్క్యులేట్ చేసినట్లు పోలీసులు గుర్తించారని తెలిపారు. ఈవ్యవహారంలో ఘట్‌కేసర్ తహశీల్దార్ భీమర్తి చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. భూమి వక్ఫ్‌బోర్డుకు సంబంధించినదని ప్రక్రియ పెండింగ్‌లో ఉందని ఉన్నత న్యాయస్థానంను ఆశ్రయించగా మల్లారెడ్డికి అనుకూలంగా ఆదేశాలు వచ్చాయని తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు మ్యుటేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఈకేసులో అన్నోజీగూడకు చెందిన బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, బాలగౌని సుమన్‌గౌడ్, గాదె యాదగిరిలపై కేసు నమోదు చేశారని ఈవ్యవహారంలో ఇంకా ప్రమేయం ఉన్న వ్యక్తులను కూడా అరెస్ట్ చేసి ఇలాంటి తప్పుడు అధికారుల లేఖలను సృష్టించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కొండల్‌రెడ్డి డిమాండ్ చేశారు.

కళల ద్వారానే జాతికి గుర్తింపు : ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

చిక్కడపల్లి నవంబర్ 14 (ప్రభాతవార్త) : ఏ దేశానికైనా, జాతికైనా ప్రత్యేక గుర్తింపు రావాలంటే అది కేవలం కళల ద్వారానే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ పూర్వ ఉపసభాపతి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయగానసభలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పౌరాణిక, పద్య, సాంఘిక నాటకోత్సవాలను , కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కిన్నెర 49వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పౌరాణిక, పద్య, సాంఘిక నాటకోత్సవాలను ముఖ్య అతిథిగా విచ్చేసిన మండలి బుద్ధప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడుతూ చరిత్రలో ఎందరో మహా పాలకులు ఉన్నప్పటికీ, శ్రీకృష్ణదేవరాయల వంటి వారిని నేటికీ స్మరించుకుంటున్నామంటే.. అందుకు వారు కళలు, సాహిత్యం, భాషా పరిరక్షణకు చేసిన కృషే కారణమని పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి. రమణాచారి మాట్లాడుతూ.. నేటి తరం ప్రజలు సామాజిక మాధ్యమాల్లో రీల్స్ చూడటంపై చూపుతున్న ఉత్సాహాన్ని, సంప్రదాయ నాటకాలను తిలకించడంలో చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రేక్షకులు నాటక రంగానికి ఆదరణ పెంచాలని కోరారు. కార్యక్రమంలో ఆదిలీల ఫౌండేషన్ అధినేత ఆదినారాయణ, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, కిన్నెర సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురాం, సుబ్బారావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ పానుగంటి లక్ష్మీ ్మనరసింహం పంతులు రచించిన, డాక్టర్ విభానుపూడి సుబ్బరాజు వహించిన పాదుకా పట్టాభిషేకం" (పౌరాణిక నాటకం) ను సుమిత్ర యూత్ అసోసియేషన్ (ఖమ్మం) ప్రదర్శన జరిగింది.

సిసి రోడ్ల నిర్మాణంతో అభివృద్ధి మరింత వేగవంతం : ఎమ్మెల్యే

కొంపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త మౌలిక వసతుల కల్పనతోనే ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. కొంపల్లి సర్కిల్ పరిధిలోని శ్వేత శుభం వద్ద సుమారు రూ.5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇచ్చి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వేగంగా విస్తరిస్తున్న పట్టణీకరణకు అనుగుణంగా కొంపల్లి పరిధిలోని కాలనీల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు. కొంపల్లి ప్రాంతం రోజురోజుకు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కాలనీల్లో అంతర్గత రహదారుల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యాల మెరుగుదల వంటి పనులను దశలవారీగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులతో కాలనీల్లో రాకపోకలు సులభతరం కావడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. రానున్న రోజుల్లోనూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రతి కాలనీకి అవసరమైన రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర సౌకర్యాలను కల్పిస్తూ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్వేత శుభం చైర్మన్ సృజన్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సెక్రటరీ రమేష్ కుమార్, సంయుక్త కార్యదర్శి దామోదర్ పుట్ట, కోశాధికారి శివకుమార్ రెడ్డి, డైరెక్టర్లు వినయ్ కుమార్, సుబ్రజిత్ నాథ్, జోగి జోగారావు, వాణి, కాలనీవాసులు, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణవేణి, వినోద్ కుమార్, నాయకులు వేణు, ఎండీ ఖాదర్ (షన్ను భాయ్), కిట్టు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

మియాపూర్ నవంబర్ 14, ప్రభాతవార్త: ప్రజాసేవే లక్ష్యంగా, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ ఉచిత మెగా మెడికల్ క్యాంప్ విజయవంతమైంది. మియాపూర్-మక్తా మహబూబ్‌పేట్ డివిజన్ పరిధిలోని నిర్విత్తి హోమ్స్ కమ్యూనిటీ హాల్‌లో మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సహకారంతో, నిర్విత్తి హోమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సౌజన్యంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో 300 మందికి పైగా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. శిబిరంలో పాల్గొన్న ప్రజలకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు నిపుణులైన వైద్యుల సలహాలు, అవసరమైన మందులు, ఆరోగ్య పరిరక్షణపై సూచనలు ఉచితంగా అందించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య సేవలు పొందలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. మమతా హాస్పిటల్ సహకారంతో అవసరమైన వారికి ఉచిత రవాణా సౌకర్యాన్ని కూడా కల్పించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వరుసగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న యలమంచి ఉదయ్ కిరణ్ సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్ కూడా ఉదయ్ కిరణ్ సేవా నిరతిని అభినందించారు. విద్య, యువత, సామాజిక సంక్షేమ రంగాల్లోనూ ఆయన పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు నర్సింగ్ రావు, చంద్రమౌళి, రావిపాటి వెంకటేశ్వర్లు, బాబ్జీ, సింధూర, నాగేశ్వర రావు, శ్రీకాంత్, శ్రీనివాసు, శరత్, మధు, రాధాకృష్ణ, ప్రవీణ్, వంశీ, రత్నాచారి, సాయినిఖిల్, వినోద్, గిరి, అనిల్, కామినేని వాసు, కార్తీక్, వలభనేని నరసింహారావు, ప్రకాష్, సత్య, శేషగిరిరావు, శేఖర్, సుబ్బారావు, నరసింహారావు, శ్రీజిత్, రమేష్, గోపాల్, రాజేష్, వాసు, చాణుక్య, మహేష్, సుజాత, పద్మ, సత్యం తదితరులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, నిర్విత్తి హోమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పబ్బ వేణు గోపాల్, జనరల్ సెక్రటరీ ప్రసూన్ చిలుకూరి, సుధాకర్ ఆత్మకూరి, శ్రీనివాస్ జాంపల్లి, సాయి గణేష్ మారిశెట్టి, రాఘవేంద్ర ఆకుల, నాగరాజు కొవ్వి, హేమంత్ రెడ్డి మాడ, అలేఖ్య రెడ్డి, అనిల్, జగన్మోహన్ రావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ విగ్రహం ఎదుట బంజారాల రిజర్వేషన్‌ల స్వర్ణోత్సవాల ముగింపు సభ

సైఫాబాద్, నవంబరు 14 ప్రభాతవార్త: లంబాడీలకు ఎస్టీ జాబితాలో రిజర్వేషన్‌లు కల్పించి అర్ధశతాబ్దం పూరైన సందర్భంగా కొనసాగిన స్వర్ణోత్సవాల ముగింపు సభ ఈ నెల 22 తేదీన నక్లెస్‌రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద కొనసాగుతుందని బంజారా భారత్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ఎంపి రవీంద్రనాయక్, రాష్ట్ర అధ్యక్షుడు డా.జగన్‌నాయక్ తెలిపారు. ఈ మేరకు ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు 1976లో గిరిజన లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చడం జరిగిందని, దీంతో లంబాడీ జాతి ఎంతో అభివృద్ధి సాధించిందని, ఇందుకు కృతజ్ఞతగా స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. 22వ తేదీన జరిగే ముగింపు సభలో ఇందిరాగాంధీ విగ్రహానికి భారీ స్థాయిలో పుష్పమాల్యార్పణ కార్యక్రమం జరుగుతుందని, ఈ సభలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొంటారని, అలాగే బంజారా నేతలు హాజరవుతారని చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ కాంగ్రెస్ పార్టీ నేతలైన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ కుటుంబాలపై ఇంకెంతకాలం నిందలు కొనసాగిస్తారని ప్రశ్నించారు. గతంలో మోదీ ఇచ్చిన హామీ ప్రకారం విదేశాల నుంచి నల్లధనం తీసుకువచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తామని, ప్రతి ఏడాది 2 కోట్లు ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

వైట్ కాలర్ ఆర్థిక నేరాలను అరికట్టడానికి సిట్, సిఐడి, సిసిఎస్, ఈడి సమావేశం కావాలి

సైఫాబాద్, నవంబరు 14 ప్రభాతవార్త: రాష్ట్రంలో రోజురోజుకు పెరిగిపోతున్న వైట్ కాలర్ ఆర్థిక నేరాల కట్టడికి సిట్, సిఐడి, సిసిఎస్, ఈడి అధికారులతో ప్రత్యేకంగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి నేరాలను అరికట్టాలని విక్టిమ్స్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్ (విఆర్‌పిటి) కన్వీనర్ గిరిప్రసాద్‌శర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెట్టుబడుల పేరుతో వందల కోట్ల రూపాయలు వసూలు చేసి మోసగిస్తున్న సంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కోరారు. ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్‌నేషనల్, అక్షర చిట్ ఫండ్స్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి చార్జి షీటులను దాఖలు చేయాలని, బెయిల్‌పై ఉన్న నిందితులపై నిఘా ఉంచి, అక్రమ ఆస్తులను తక్షణమే అటాచ్ చేయాలని కోరారు.

బాధితుల ఫిర్యాదులకు రసీదులు ఇస్తూ కోర్టుల ద్వారా ఆస్తులను విక్రయించి ప్రజల సొమ్మును తిరిగి ఇప్పించాలి.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు!


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ శ్వేత శివారెడ్డి

కొందుర్గు నవంబర్ 14 ప్రభాతవార్త : బాలల దినోత్సవ వేడుకలను మండలంలో విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. భారత తొలి ప్రధానమంత్రి దివంగత జవహర్లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని కొందుర్గు, రేగడి చిలకమర్రి గ్రామాలలోని పాఠశాలలతో పాటు పలు పాఠశాలల ఆవరణలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కొందుర్గు, రేగడి చిలుక మరి గ్రామాలలో ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన బాలల దినోత్సవ కార్యక్రమానికి ఆయా గ్రామాల సర్పంచులు చౌదాపురం ప్రభాకర్, ఎనుబోతుల శ్వేత శివారెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను అభినందించి వారికి పెన్నులను పెన్సిలను, నోటు పుస్తకాలను అందజేసి బాగా చదువుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రమేష్, లింగారెడ్డి, ఉపాధ్యాయులు సంజీవ, నారాయణ, గణేష్, పరమేశ్వరి తోపాటు పంచాయతీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

హిందూ వ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకోవాలి

బజరంగ్‌దళ్ అఖిల భారత కన్వీనర్ కిషన్ ప్రజాపతి



అత్తాపూర్ నవంబరు 14,ప్రభాతవార్త : భాగ్యనగర్ పర్యటనలో భాగంగా మైలార్‌దేవ్‌పల్లికి వచ్చిన బజరంగ్‌దళ్ అఖిల భారత కన్వీనర్ కిషన్ ప్రజాపతి బలోపాసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రేమావతిపేటలోని బజరంగ్‌దళ్ జిల్లా కో కన్వీనర్ శ్రీరామ్ నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాగ్యనగర్‌లో జరుగుతున్న హిందూ వ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకోవాలని, హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాంత కన్వీనర్ ముఖేష్ యాదవ్, నగర కన్వీనర్ అఖిల్, నగర కోకన్వీనర్ రాహుల్, జిల్లా కన్వీనర్ పవన్‌తో పాటు బజరంగ్‌దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులుగా విద్యార్థులు!



జిల్లెడు చౌదరిగూడ, ,నవంబరు 14 ,ప్రభాతవార్త: విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుర్రంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌గా సిరివెన్నెల, డిఈఓగా నందిక, ఎంఈఓగా నెహశ్రీ, జిహెచ్ఎంగా శ్రీనిధి, హెచ్ఎంగా భరత్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కిరణ్‌కుమార్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విఠల్, సర్పంచ్ జంగయ్య, పంచాయితీ కార్యదర్శి యాదయ్య, సుగుణ, జువేరియ, నిర్మళ తదితరులు పాల్గొన్నారు. చౌదరిగూడలో జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చౌదరిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా, రాజకియనాయకులుగా వ్యవహరించారు. పాఠశాలకు చెందిన అర్చణ జిహెచ్ఎంగా వ్యవహారించారు. అలాగె ఆర్‌జెడిగా అక్షిత, విద్యాశాఖ మంత్రిగా రాఘవి, ఎమ్మెల్యేగా సానియా, కలెక్టర్‌గా నౌరిన్, డిఈఓగా సైఫ్, జడ్పి చైర్మన్‌గా ఇషాన్, జడ్పి సిఈఓగా అమల్, సర్పంచ్‌గఆ నిహారిక, ఎపిపిసి చైర్మన్‌గా ప్రవల్లికలతో పాటు మరో 36మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునిత, సర్పంచ్ శ్వేత చంద్రబాబుగౌడ్, ఎజాజ్‌ఆలీ, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

చౌదరిగూడలో ఘనంగా బాలల దినోత్సవం


నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ దేవి రామ్‌చరణ్

జిల్లెడు చౌదరిగూడ, నవంబరు 14 ప్రభాతవార్త: జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో శనివారం బాలల దినోత్సవాన్ని ఘనంగ జరుపుకున్నారు. మండలంలోని చింతకుంటతాండాలో చాచా నెహ్రూ చిత్రపటానికి పూల మాళలు వేసి నివాళులర్పించారు. నెహ్రూకు చిన్నపిల్లలు అంటె ఎంతో ఇష్టమని అందువల్లనే ఆయన పుట్టిన రోజున బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు సర్పంచ్ దేవిరామ్‌చరన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు శ్వేత, నరేష్, సోనా తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆటల పోటీలు - బహుమతుల అందజేత

ఘట్‌కేసర్, నవంబరు 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్‌లోని దివ్యాంగుల పునరావాస కేంద్రంలో శనివారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించగా ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన పిల్లలకు డిఆర్‌డిఏ డిపిఎం ఆనంద్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ పోటీల్లో ఆసక్తిగా పాల్గొడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎంఎస్ అధ్యక్షురాలు లలిత, ఎన్‌హెచ్‌సీ సెంటర్ అధ్యక్షులు రవి, సీసీ శివశంకర్, సిబ్బంది, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మూడేళ్లుగా ఫ్లాట్ల కోసం ఎదురుచూపులు..

వాసవి అర్బన్ యాజమాన్యంపై ఫ్లాట్ ఓనర్ల ఆగ్రహం

కొంపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త వాసవి అర్బన్‌లో ఫ్లాట్ల అప్పగింతలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ ఫ్లాట్ ఓనర్లు ఆందోళనకు దిగారు. తమకు కేటాయించిన ఫ్లాట్లను నిర్ణీత గడువులోగా అప్పగించకుండా భవన నిర్మాణ యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. గత మూడేళ్లుగా ఫ్లాట్ల కోసం ఎదురుచూస్తున్న 1,800 మందికి పైగా బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఇప్పటికే డబ్బులు చెల్లించి ఫ్లాట్లను కొనుగోలు చేసినప్పటికీ, ఇప్పటివరకు వాటిని స్వాధీనం చేయకపోవడంతో ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్ణీత సమయంలో నిర్మాణ పనులు పూర్తి చేసి ఫ్లాట్లను అప్పగించాల్సి ఉన్నప్పటికీ, యాజమాన్యం పదేపదే జాప్యం చేస్తోందని ఆరోపించారు. ఫ్లాట్లను వెంటనే అప్పగించడంతో పాటు తమ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) సంస్థ జరిమానా విధించినప్పటికీ యాజమాన్యం తీరులో ఎలాంటి మార్పు కనిపించడం లేదని ఫ్లాట్ ఓనర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల ఆదేశాలు, జరిమానాలను సైతం పట్టించుకోకుండా జాప్యం కొనసాగించడం సరికాదని మండిపడ్డారు. మూడేళ్లుగా తమ సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నామని, యాజమాన్యం వెంటనే స్పందించి ఫ్లాట్లను స్వాధీనం చేయాలని కోరారు. తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు ఆందోళనను కొనసాగిస్తామని బాధితులు హెచ్చరించారు. పెద్ద సంఖ్యలో ఫ్లాట్ ఓనర్లు రోడ్డుపై బైఠాయించడంతో బాచుపల్లి వాసవి అర్బన్ ఫ్లాట్ల వివాదం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

హెబ్రోను చర్చి సొసైటీ ప్రతినిధి రాగి వీరాచారి

చిక్కడపల్లి నవంబర్ 14 (ప్రభాతవార్త) : సామాజిక మాధ్యమాల్లో తనపై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెబ్రోను చర్చి సొసైటీ ప్రతినిధి రాగి వీరాచారి పోలీసులను కోరారు. ఈ మేరకు శనివారం గోల్కొండ క్రాస్‌రోడ్డులోని చర్చి ప్రాంగణంలో ఆయన మాట్లాడారు. తన గొంతును మిమిక్రీ చేస్తూ నకిలీ ఆడియోలను రూపొందించి సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ మానసికంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. . ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్‌తో పాటు ముషీరాబాద్, చిక్కడపల్లి పోలీసు అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న అసత్య ప్రచారం.



నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు నివాళులర్పిస్తున్న విద్యార్థులు,ఉపాధ్యాయులు

ఘనంగా నెహ్రూ జయంతి

కుల్కచర్ల,నవంబరు 13,ప్రభాతవార్త: భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను మండల పరిధిలోని చెల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాలల దినోత్సవంతో పాటు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళుల ర్పించారు. అయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శకుంతల కేశవులు,పాఠశాల ఛైర్మన్ సంతోష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్,గ్రామ కార్యదర్శి రమాదేవి,అంగన్వాడి టీచర్ శకుంతల,ఆశా కార్యకర్త లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అటపాటలతో సందడిగా సంబరాలు



జవహర్‌నగర్, నవంబరు14.ప్రభాతవార్త: మేడ్చల్- మల్కాజి గిరి జిల్లా,కాప్రా మండలం జవహర్‌నగర్‌లోని జె.ఎన్.పి. హెచ్.ఎస్. పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలు,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.చిన్నారుల కేరింతలు,ఆటలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్నితలపించింది. పాఠశాల డైరెక్టర్ మురళీ ధర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి మాట్లాడుతూ..పిల్లలే దేశ భవిష్యత్తు అని,ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వెలికితీయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని బాలల దినోత్సవ వేడుకలను ఆనందోత్సాహల మధ్య జరుపుకున్నారు.

ఎన్ఎస్ఎస్ ఫ్రీ రిపబ్లిక్ డే సన్నాహక ప్రదర్శనలు




అనురాగ్ యూనివర్శిటీలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ఫ్రీ రిపబ్లిక్ డే సన్నాహక కార్యక్రమం

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 14, ప్రభాతవార్త: పోచారం డివిజన్ వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్శిటీలో నిర్వహి స్తున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఫ్రీ రిపబ్లిక్ డే పరేడ్ శిబిరం శుక్రవారం ఐదవ రోజున క్రమశిక్షణ, సాంస్కృతిక వైవిధ్యం, నషాముక్త్ ర్యాలీలు నిర్వహించారు. రోజువారీ కార్య క్రమంలో భాగంగా ఆయా రాష్ట్రాల నుండి విచ్చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మార్చింగ్, డ్రిల్ కదలికలు, సమన్వయం, సమయపాలన, క్రమశిక్షణ వంటి అంశాలపై సాధన చేశారు. వాలంటీర్లుతమ తమ రాష్ట్రాలకు చెందిన సంస్కతి, సంప్రదాయాలు, జానపద నృత్యాలు, సంగీతం, సాంప్రదాయ వస్త్రధారణను ప్రతిబింబించే సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. అనంతరం నషాముక్త్ ర్యాలీ నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నషాముక్త్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ డైరెక్టర్ ఆర్. సైదా, అనురాగ్ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ సి. మల్లేశ్, కంటింజెంట్ లీడర్లు, ఎన్ఎస్ఎస్ అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు


కుల్కచర్ల,నవంబరు 14,ప్రభాతవార్త: భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు మండల పరిధిలోని గొరిగడ్డ తాండ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాలల దినోత్సవంతో పాటు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఆ యన సేవలను కొనియా డారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబిక లాలు నాయక్,ఉప సర్పంచ్ శొభ, పంచాయతీ కార్య దర్శి కమ్రుద్దీన్ ,ఎస్‌టి సెల్ అధ్యక్షులు రాంచం దర్ నాయక్, గ్రామ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్

కీసరలో బాలల దినోత్సవ వేడుకలు

కీసర, నవంబరు14, ప్రభాతవార్త: కీసర సర్కిల్ పరిధిలోని కీసరలోని జవహర్ నవోదయ విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఉత్సాహభరితంగా, వైభవంగా నిర్వహించారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఈ వేడుకలను నిర్వహించారు. చిన్నారుల పట్ల నెహ్రూకు ఉన్న అపారమైన ప్రేమ, విద్యార్దుల పట్ల ఆయనకున్న అభిమానాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యాలయ ప్రిన్సిపాల్ మాధవరావు అధ్యక్షతన వహించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విద్యార్దుల కోసం వివిద సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్దులు ఉత్సాహంగా పాల్గొని పాటలు, నృత్యాలు, నాటికలు, వక్తృత్వ పోటీలు, కవితా పఠనం, చిత్రలేఖనం, వ్యాసరచన. కథా వినిపింపు వంటి కార్యక్రమాలను ప్రదర్శించారు. అంతే కాకుండా క్విజ్ పోటీలు, ఆటల పోటీలు, సరదా వినోద కార్యక్రమాలు నిర్వహించి విద్యార్దుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికతీశారు. విద్యార్దులు పండిట్ నెహ్రూ వేషదారణలో పాల్గొని ఆయన ఆశయాలు, బాలలపై అయనకున్న ప్రేమను చాటిచెప్పారు.



బాలల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ముందుకు



.మేడ్చల్ జిల్లాలో బాలల దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఇంతియాజ్, జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ రాజారెడ్డి, సభ్యులు బిఎన్.రాంమోహన్, తదితరుల దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 14, ప్రభాతవార్త: బాలల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని, బాలల హక్కులపై అవగాహన కల్పించటం అవసరమని మేడ్చల్ జిల్లా సంక్షేమ అధికారి శారద పేర్కొన్నారు. శనివారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని బహదూర్‌పల్లి ఆన్సర్ కుటుంబం చైల్డ్ కేర్ ఇన్సిట్యూట్‌లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ నెల 14నుంచి 20వ తేదీ వరకు బాలల వారోత్సవాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ బాలల హక్కుల గురించి, ప్రతి చిన్నారికి విద్య, ఆరోగ్యం, పోషకాహారం, రక్షణ, సమాన అవకాశాలు కల్పించటం అందరి బాధ్యత అని అన్నారు. బాల్య వివాహాలు, బాలకార్మికత్వం, బాలలపై జరిగే హింస, వేధింపులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె సూచించారు. బాలల రక్షణ కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098నెంబర్‌ను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. బాలలే భావి భారత పౌరులని ప్రతి బాలునికి హక్కులు, బాలికలకు భద్రత, ప్రతి చిన్నారికి సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బాలల హక్కులను గౌరవిద్దాం..బాలల భవిషత్‌ను కాపాడుదాం అని సంబంధిత అధికారులు పిలుపు నిచ్చారు. వివిధ బాలల సంరక్షణ సంస్థల (సిసిఐ) చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని నృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక ప్రదర్శనలతో అందరిని ఆకట్టుకున్నారు. ఆ తరువాత అధికారులు, చిన్నారుల సమక్షంలో కేక్ కటింగ్‌ను చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి ఇంతియాజ్ రహీం, జిల్లాల బాలల సంక్షేమ కమిటీ (సిడబ్ల్యుసి) చైర్‌పర్సన్ రాజారెడ్డి, సభ్యులు బిఎన్.రాంమోహన్, నాగజయశ్రీ, కుత్బుల్లాపూర్ సిడిపిఓ రేణుక, అల్వాల్ సిడిపిఓ స్వాతి, ఆన్సర్ కుటుంబం చైల్డ్ కేర్ ఇన్సిట్యూట్ ఎండి సూర్యారావు, దుండిగల్ పిఎస్ ఎస్సై సరళ, జిల్లాల బాలల పరిరక్షణ సిబ్బంది, సాధన సంస్థ, వివిధ సంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలి



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో మెడికల్ ఆఫీసర్లతో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కె.ఆనంద్,పాల్గొన్న తదితరుల దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 14, ప్రభాతవార్త:జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను లక్ష్యాలకు అనుగుణంగా అమలు చేయాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ఆనంద్ సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించటంపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయంలో వైద్యాధికారులతో సమీక్షా సమావేశంను ఆయన నిర్వహించారు. వైద్యసేవలపై, జాతీయ ఆరోగ్యకార్యక్రమాలపై తీరుపై ఆయన సమీక్షించారు. మాతా-శిశు ఆరోగ్యం, ఇమ్యూనైజేషన్, ఎన్‌సిడి,టిబి, ఆర్‌బిఎస్‌కె, పిసిపిఎన్‌డిటి, కుటుంబ సంక్షేమం, పల్లె దావఖానాలు, ఎబిహెచ్ఎ, ఎబిఎఎస్, ఆరోగ్య కార్యక్రమాల పోర్టల్‌లలో డేటా నమోదు, ఫీల్డ్ స్థాయి పర్యవేక్షణలు, పలు కార్యక్రమాలపై వాటిని పురోగతిపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కె.ఆనంద్ మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాల్సిన బాధ్యత ప్రతి మెడికల్ ఆఫీసర్‌పై ఉందన్నారు. కేవలం రికార్డులకే పురోగతి చూపించటం కాకుండ క్షేత్రస్థాయిలో ప్రజలకు వాస్తవంగా సేవలు అందుతున్నాయా లేదా అన్నదాపై నిరంతరం వైద్యాధికారులు పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. ఆరోగ్యకేంద్రాల్లో వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, వ్యాక్సిన్ల నిర్వాహణ, రికార్డుల నవీకర, లైన్‌లీస్టుల నిర్వాహణ, హైరిస్క్ కేసుల ఫాలోఅప్, డ్యూలీస్టులు, డేటా ఎంట్రీ తదితర అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని ఆయన హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని, నివేధికలు సమయానికి సమర్పించాలని, క్షేత్రస్థాయి లో పర్యవేక్షణను మరింత పెంచాలని వైద్యాధాకారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారు ,పనులను ఆలస్యం చేసే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కె.ఆనంద్ స్పష్టం చేశారు. ప్రతి మెడికల్ ఆఫీసర్ ఆరోగ్యకార్యక్రమాలపై తన పరిధిలో పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. సమస్యలను గుర్తించి పరిష్కరించటానికి ముందు ఉండాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పలువురు జిల్లా వైద్య సంబంధిత అధికారులు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డయాబెటిక్స్ బారిన పడిన చిన్నారులను ప్రభుత్వం ఆదుకోవాలి



చిన్నారుల కోసం మార్గదర్శకాల పోస్టర్‌ను అందజేసిన డయాబెటిక్స్ సొసైటీ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు కె.శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లుల దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 14, ప్రభాతవార్త:టైప్-1 డయాబెటిక్స్‌తో బాధ పడుతున్న విద్యార్థులకు ప్రత్యేక రక్షణ, వైద్య సహకారం, కనీస సదుపాయాలు కల్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని, విద్యాశాఖ అధికారులను టైప్-1 డయాబెటిక్స్ సొసైటీ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు కె.శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు కోరారు. చిన్న వయస్సులోనే టైప్-1 డయాబెటిక్స్ బారిన పడిన చిన్నారులను ప్రభుత్వం ఆదుకోవాలి వారు కోరారు. ఈ విషయంపై రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్‌కు వినతిపత్రం, మార్గదర్శకాలను వారు అంద జేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే టైప్-1డయాబెటిక్స్ బారినపడిన పిల్ల లు ప్రతి రోజు పరీక్షించుకోవటం, అవసరమైన సమ యాల్లో ఇన్సులిన్ ఇంజక్షన్లు తీసుకోవటం తప్పనిసరి అని, పాఠశాల సమయాల్లో తగిన అవగాహన, సహ కారం లేక పోవటం వల్ల బాధిత చిన్నారులు తీవ్రమైన శారీరక, మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం, భవిషత్‌ను దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

..తరగతి గదిలోకి ఇన్సులిన్ పెన్ పంప్, గ్లూకోమీటర్ అనుమతి ఇవ్వాలి..

విద్యార్థుల తరగతి గదిలోకి ఇన్సులిన్ పెన్ పంప్, గ్లూకోమీటర్‌లు అత్యవసర సమయాల్లో రక్తంలో చక్కెర స్థాయి తగ్గినపుడు హైపోగ్లోసెమియా తీసుకోవటానికి గ్లూకోజ్ బిస్కెట్స్ లేదా చాక్లెట్లను వారి వద్ద ఉంచుకోవటానికి పూర్తి అనుమతి ఇవ్వాలని, అదే విధంగా పరీక్షా కేంద్రాల్లోకి వైద్య పరికరాలను అనుమతించటంతో పాటు పరీక్ష రాస్తున్న సమయంలో చక్కెర స్థాయిలలో హెచ్చు తగ్గులు సంభవిస్తే చికిత్స తీసుకోవటానికి అదనపు సమయం కేటాయించాలని వారు సూచించారు.

..ఆహారం విరామ సమయాల్లో తీసుకోవటానికి అనుమతించాలి..

తరగతుల మధ్యలో అవసరమైనపుడు చిన్నపాటి స్నాక్స్ తీసుకోవటానికి మంచి నీరు త్రాగటానికి, మూత్ర విసర్జనకు వెళ్లటానికి ఉపాధ్యాయులు ఎటు వంటి అభ్యంతరాలు చెప్పకుండా ప్రభుత్వం, విద్యాశాఖ అనుమతించాలని వారు కోరారు.

..పాఠశాలలో ప్రత్యేక గది ఇన్సులిన్ కోసం ఏర్పాటు చేయాలి

పాఠశాలలో ఇన్సులిన్ ఇంజెక్షన్ తీసుకోవటానికి రక్త పరీక్ష చేసుకోవటానికి సురక్షితమైన మెడికల్ రూమ్‌ను అందుబాటులో ఉంచాలని ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని వారు సూచించారు.

..ఉపాధ్యాయులకు, పిఈటిలకు అవగాహన అవసరం..

ఈ విషయంపై ఉపాధ్యాయులకు, పిఈటిలకు కూడ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. టైప్-1 డయాబెటిక్స్ లక్షణాలు, అత్యవసర పరిస్థితుల్లో షుగర్ లేదా హైషుగర్ ఉన్న సమయంలో ప్రథమ చికిత్సలను అందించటానికి ఉపాధ్యాయులకు, పిఈటిలకు ప్రత్యేక శిక్షణ అవగాహన కల్పించాలని వారు సూచించారు.


..వివక్ష లేని వాతావరణం..కల్పించాలి..

డయాబెటిక్స్ కారణంగా విద్యార్థులను క్రీడలు లేదా ఇతర కార్యకలాపాలకు దూరం పెట్టకుండా తోటి విద్యార్థులలో అవగాహణ కల్పించి వారికి అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. టైప్-డయాబెటిక్స్ అనేది పిల్లల జీవనశైలి వల్ల వచ్చే వ్యాధి కాదని, ఇది ఒక ఆటో ఇమ్యూన్ పరిస్థితి అని సమాజం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించాలని రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలకు స్పష్టమైన మార్గదర్శకాలన జారీ చేయాలని, చిన్నారులు విద్యాభ్యాసంకు భరోసా కల్పించాలని టైప్-1డయాబెటిక్స్ సొసైటీ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు కె.శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు కోరారు.

ఆపదలో ఉన్న కుటుంబాలకు సిఎం సహాయ నిధి అండ

జవహర్‌నగర్, నవంబరు14.ప్రభాతవార్త: జవహర్‌నగర్ బీజేఆర్ నగర్, బాలాజీ నగర్‌కు చెందిన పాలకుర్తి శివ కార్తీక్‌కు ముఖ్యమంత్రి సహాయనిధినుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును ము న్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా శనివారం తన కార్యాలయంలో అందజేశారు. ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ ఆర్థిక సహాయం మంజూరైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద,మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. సహాయం అందుకున్న శివ కార్తీక్ కుటుంబ సభ్యులు ముఖ్య మంత్రికి, చెక్కు అందజేసిన మాజీ డిప్యూటీ మేయ ర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.సీనియర్ నాయకులు మెట్టు వెంకన్న,కుటుంబ సభ్యులు పాలకుర్తి పార్థసారథి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత, సత్ప్రవర్తన



భక్తులను సన్మానిస్తున్న గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి

ఆమనగల్లు (కడ్తాల్), నవంబరు14, ప్రభాతవార్త: ఆధ్యాత్మికత మనిషిలో మానసిక ప్రశాంతతను, ఆత్మ విశ్వాసాన్ని, సత్ప్రవర్తనను పెంపొందిస్తుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవాలని సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. ఆధ్యాత్మికతతో ఐక్యమత్యం సాధించవచ్చున్నారు. రామేశ్వర క్షేత్రంలోని వీరాంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండవ శనివారం సందర్భంగా కడ్తాల్ మండల బీసీ సంఘం అధ్యక్షుడు మాధారం గణేష్‌గౌడ్ దంపతులు వ్రతం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన లక్ష్మీ నర్సింహారెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వ్రతం నిర్వహించిన మాధారం గణేష్‌గౌడ్ దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని ఆధ్యాత్మిక చింతనకు కేటాయించాలని సూచించారు. భగవంతునిపై విశ్వాసం, పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత వంటి విలువలు మనిషి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు. దేవాలయాల్లో నిర్వహించే పూజలు, వ్రతాలు కేవలం సంప్రదాయాలకే పరిమితం కాకుండా భక్తిభావాన్ని, ఐక్య తను, సేవా దృక్పథాన్ని పెంపొందించేలా ఉండాలని అన్నారు . ఆధ్యాత్మికతతో పాటు మానవ సేవకు కూడా ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి భీముడు, అన్మాస్పల్లి సర్పంచ్ శ్రీను నాయక్, మాజీ రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య, శ్రీరాములు గౌడ్, జగన్ గౌడ్, శ్రీను నాయక్, రవీందర్ రెడ్డి, కరుణాకర్, లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్, నరసింహ, శ్రీకాంత్ రెడ్డి, సురేష్, అశోక్ ముదిరాజ్, దేవులా నాయక్, అనిల్ యాదవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు లాప్‌టాప్ అందజేత

తలకొండపల్లి నవంబర్ 14,ప్రభాత వార్త, తలకొండపల్లి మండలం ఖానాపూర్ పాఠశాలకు బాలల దినోత్సవం సందర్భంగా ఉన్నతి శిక్ష ఫౌండేషన్ నుండి చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి ల్యాప్‌టాప్ ను గ్రామ సర్పంచ్ అనిత శ్రీనివాస్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయునికి మరియు ఉపాధ్యాయులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.మా ఫౌండేషన్ నుండి విద్యకు అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేశారు.గ్రామ సర్పంచ్ అనిత మాట్లాడుతూ... ఫౌండేషన్ సేవలు అద్భుతమని, ప్రభుత్వ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఫౌండేషన్ సేవలు ఎంతో ఉపయోగపడతాయని కొనియాడారు. చైర్మన్ సుధాకర్ రెడ్డికి, ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ బండి రఘుపతి, దేవునిపడకల్ మాజీ సర్పంచ్ శ్రీశై లం, గ్రామ ఉపసర్పంచ్ గోపాల్ నాయక్, సభ్యులు శ్రీరామ్, వసపుల రమేష్, బిక్షపతి, శంకర్, యాదగిరి, శివ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి

ఆధ్యాత్మికతను ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలి

కడ్తాల్, నవంబరు 14, ప్రభాతవార్త : కల్వకుర్తి నియోజకవర్గంలో విద్య వైద్యం ఉపాధి లక్ష ్యంగా స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి ఉద్యోగాలకు ప్రయత్నం మొదలుపెట్టారు. అదేవిధంగా వైద్య పరంగా పేద ప్రజల కోసం తన చేతనైనంత ఆర్థిక సహాయం చేస్తూ వారికి అండగా ఉంటూ, తోడ్పాటు అందిస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. మన సంస్కృతికి, సంప్రదాయాలకు నిలయమైన దేవాలయాల నిర్మాణాలకు కూడా తమ వంతుగా సహకార మందిస్తున్నామని తెలిపారు. ఆధ్యాత్మికతను ప్రతి ఒక్కరు అలవాంచుకోవాలని భక్తి భావంతో మానసిక ప్రశాంతత సాధ్యం అని తద్వారా సమాజ శాంతికి దోహదపడుతుందని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శనివారం కడ్తాల్ మండల. పరిధిలోని పోచమ్మ గడ్డ తండాలో నిర్మాణ దశలో ఉన్న తుల్జా భవాని మాత ఆలయాలను మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. నిర్మాణంలో ఉన్న తుల్జా భవాని ఆలయనిర్మాణానికి తమ వంతు సహాయ సహకా రాలు అందిస్తామని రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సేవ్య నాయక్, రామచంద్రనాయక్, ఉపసర్పంచ్ రఘుపతి నాయక్, బిక్య నాయక్, గ్రామ పెద్దలు, ఐక్యత పౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, రఘు, లింగం, మల్లేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందిస్తాం

కడ్తాల్, నవంబరు 14, ప్రభాతవార్త : కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీత నర్సింహ ముది రాజ్ లబ్ధిదారులకు అంద జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభు త్వం అర్హులైన పేదలకు చేయూత అందించాలనే లక్ష్యంతో పింఛన్లు మం జూరు చేస్తోందన్నారు. ప్రస్తుతం మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందజేస్తు న్నామని, త్వరలోనే మిగిలిన అర్హులైన వారందరికీ కూడా పింఛన్లు మంజూరు చేసి అందజేస్తామని తెలిపారు. అర్హులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె పేర్కొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే లక్ష్యం

కీసర ,నవంబరు14, ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మేడ్చల్ జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు బెలిదె రమేష్‌గుప్తా అన్నారు. కీసర సర్కిల్‌లో బత్తిని శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి కావడంతో గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తు న్న ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా అనేక కుటుం బాలు సొంతింటి కలను నెరవేర్చు కుంటున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుం బానికి ఇల్లు అందేలా ప్రభు త్వం కట్టుబడి ఉందని, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో కీసర సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రామిడి స్వప్న విజయ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి మచ్చాని జంగ్యయ యాదవ్, నాయకులు కర్రె బాలమణి,పాలగోని దయా నంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బత్తిని శ్రీనివాస్‌గౌడ్ ఇందిరమ్మ ఇంటి నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదె రమేష్‌గుప్తా

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం వద్దు

.. ముందస్తు ఏర్పాట్లతో రైతులకు భరోసా ఇవ్వండి!

ధారూరు, నవంబరు 14, ప్రభాతవార్త: మండలపరిధిలో వరి కోతలు ముమ్మరంగా ప్రారంభమయ్యాయి. ఈ సీజన్‌లో మండల వ్యాప్తంగా సుమారు 5,500 ఎకరాల్లో వరి సాగు నమోదు కాగా, అందులో దాదాపు 2,000 ఎకరాల వరకు సన్న రకం వరిని రైతులు సాగు చేశారు. అయితే పంట చేతికొస్తున్న తరుణంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గతంలో ఎదురైన ఇబ్బందులు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తుచర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

ఏడు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటురైతుల సౌకర్యార్థం మండలంలోని నాగారం, గురుదోట్ల, మోమిన్ కలాన్ గ్రామాలలో ధారూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో, అలాగే రాంపూర్ తండా, గట్టే పల్లి, నాగ సమందర్, ధారూర్ గ్రామాలలో హరిదాసుపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే గట్టేపల్లి, రాంపూర్, ధారూర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారం భించగా, మిగిలిన గ్రామాల్లో నూ త్వరగా కేంద్రాలను ప్రారంభించి కొనుగోళ్లు చేపట్టాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.గత అనుభవాలతో రైతుల్లో ఆందోళనగత యాసంగి సీజన్‌లో రాంపూర్, గట్టేపల్లి, ధారూర్, నాగారం కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ బ్యాగులు, లారీల కొరత తీవ్రంగా వేధించింది. ధాన్యం తూకం వేసిన తర్వాత కూడా లారీలు అందుబాటులో లేకపోవడంతో నాలుగు నుండి ఐదు రోజుల పాటు బస్తాలను కేంద్రాల వద్దే నిల్వ ఉంచాల్సిన దుస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు గట్టేపల్లి, రాంపూర్ కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత కూడా ఉండేదని, దీనివల్ల ధాన్యం కాంటా వేయడంలో తీవ్ర జాప్యం జరిగిందని గుర్తు చేస్తున్నారు. అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిసి ముద్దయ్యే ప్రమాదం ఉన్నందున, ఈసారి అలాంటి పరిస్థితి తలెత్తకుండా అధికారులు ముందస్తు అంచనాలు వేసి సరిపడా గన్నీ బ్యాగులు, లారీలతో పాటు హమాలీలను కూడా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు.బయటి మార్కెట్ వైపు సన్న రకం రైతుల చూపు?మరోవైపు, సన్న రకం (తెలంగాణ సోనా) ధాన్యానికి బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్‌కు రూ. 3,500 వరకు ధర పలుకుతోంది. బయట ఎక్కువ ధర లభిస్తుండటంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించేందుకు మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల ఈసారి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు సన్న రకం వడ్ల రాక తగ్గే అవకాశం ఉందని మండలంలో చర్చ నడుస్తోంది. అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



పొలంలో వరి కోస్తున్న హార్వెస్టరు